

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

11 డిసెంబర్ 2025 పేజీలు : 08

గురువారం


### ఆత్మకూరుకు నదుల వరదగా..

# నిధుల ప్రవాహం

- తాజాగా 21.99కోట్లు
- శాశ్వత ప్రగతి ఆనంతోనే సాధ్యం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :**

ఆత్మకూరు అంటే ఆనం.. అభివృద్ధి అంటే ఆనం.. శాశ్వత ప్రగతి అంటే ఆనం.. విభిన్నవిద్యాసంస్థలు అన్నా, రెవిన్యూడివిజన్, మున్సిపాలిటీ, జిల్లా ఆస్పత్రి అన్నా అందరూ ఠకీమని అందరూ చెప్పేపేరు ఆనం.. ఆయన నాడు,నేడూ ఆత్మకూరును అభివృద్ధి సాధించిన, సాధిస్తున్న నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖామంత్రి, నేటి రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి. ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధి విషయంలో గత 10సంవత్సరాలుగా పడకేసి ఉండగా ఏడాదిన్నర క్రితం ఎమ్మెల్యేగా ఎన్నికైన రాష్ట్ర దేవాదాయశాఖా మాత్యులు ఆనం రామనారాయణరెడ్డి అమిత వేగంగా ప్రగతిని పట్టాలెక్కించి పరుగులు తీయిస్తున్నారు. ఆయన కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ18నెలల్లోనే వందలకోట్ల నిధులు సాధించగా తాజాగా 21.99కోట్ల రూపాయలు సాధించారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాళెం వద్ద నగరవనం(పార్కు) ఏర్పాటుకు 1.4కోట్లు, సంగం మండలం గాంధీజనసంఘం నుండి పల్లిపాళెంమాదుగా సంగంవరకు రోడ్డు నిర్మాణానికి 2.76కోట్లు, మర్రిపాడు మండలంలో హైవేనుండి చాబోలు రోడ్డుకు 2.01కోట్లు, చేజర్లమండలం బోడిపాడునుండి ఓబులాయపల్లిమీదుగా ఆదూరుపల్లి రోడ్డుకు 3.18కోట్లు, చేజర్లమండలం పిఎస్‌రోడ్డు నుండి నాగులవెల్లటూరు రోడ్డుకు 1.6కోట్లు, చేజర్లమండలం విఎస్‌రోడ్డునుండి పెరుమాళ్ళపాడు రోడ్డుకు 0.98కోట్లు, ఆత్మకూరు ఏఎస్‌రోడ్డు నుండి మహిమలూరు, రామస్వామిపల్లిలమీదుగా వెంగంపల్లి రోడ్డుకు 4.77కోట్లు, అప్పారావుపాళెంరోడ్డు నుండి నల్లపురెడ్డిపల్లి, మురుగుళ్ళలమీదుగా కనుపూరుపల్లి రోడ్డుకు 3.56కోట్లు, చంద్రపడియనుండి దూబగుంటరోడ్డుకు 1.73కోట్లు నిధులను మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మంజూరు చేయించారు. ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ద్వారా ఈనిధులను ఆనం సాధించారు. ఇటీవల ఆత్మకూరు మున్సిపాలిటీలో రోడ్లు, డ్రైన్లకు 7.10కోట్లరూపాయలు సాధించారు. ఆత్మకూరులో 251మందికి 6.27కోట్ల రూపాయల గృహాల మంజూరు పత్రాలను అందజేశారు. ఇప్పటి వరకు ఆత్మకూరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధులు అనారోగ్యబాధితులకు 5.76కోట్లరూపాయలు మంత్రి ఆనం అందజేశారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోనే సంక్షేమంతోపాటు అనూహ్యంగా సమాంతరంగా అభివృద్ధి సాధిస్తున్నారు. గతంలో రామనారాయణరెడ్డి ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులుగా వ్యవహరించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థికశాఖామాత్యులుగా వ్యవహరించారు. అప్పట్లో ఆత్మకూరు నియోజకవర్గానికి దాదాపు 2500కోట్ల రూపాయల నిధులు సాధించి అనేక రహదారులు, వంతెనలు, భవనాలు నిర్మించడం తోపాటు ప్రాంతీయవైద్యశాలను, ప్రభుత్వ పాలిటెక్నిక్‌ను, రెవిన్యూ డివిజన్, మున్సిపాలిటీ, నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కస్తూర్బా పాఠశాలలు, ఆదర్శపాఠశాలలు, ఐటిఐలు సాధించారు. ఆత్మకూరులో అభివృద్ధికి చిహ్నం ఆనం అనే నానుడి జనాల్లో బలంగా నాటుకు పోయింది. 2024 ఎన్నికల్లో ఆయన టిడిపి తరపున అభ్యర్థికాగానే వైసిపి బలంగా ఉన్న ఈ నియోజకవర్గంలో అభివృద్ధి ప్రదాత వచ్చారు. ఆయన ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తే ప్రగతి పరుగులు తీస్తుందని అందరూ విశ్వశించి అనూహ్యంగా అన్నివర్గాలు ఆయనకు బాసటగా నిలిచి విజయం కట్టబెట్టారు. ఆయన ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక సీనియర్‌గా, గతంలో అనేక మంత్రిత్వశాఖలు నిర్వహించిన నేతగా చంద్రబాబు గుర్తించి ఆయనకు దేవాదాయమంత్రిగా ఎంపికచేశారు. ఆయన పదవి చేపట్టి ఏడాదిన్నర కాగా తన రాజకీయ, పాలనాను భవంతో ముఖ్యమంత్రి సాన్నిహిత్యంతో, సహచరమంత్రుల సహకారంతో ఆత్మకూరు అభివృద్ధికి కంకణదారుడయ్యారు. టిడ్కో గృహాల్లో రామాలయాన్ని సాధించారు. పంచాయతీరాజ్

-మిగతా 2లో

### విభజన వలన సర్వేపల్లి అసెంబ్లీకి

## నష్టం ఎక్కువ

- కండలేరును మరో రాజోలి బండ నాగార్జునసాగర్‌ల ప్రభుత్వం వివాదాస్పదం చేయొద్దు
- మండలాల విభజన వలన జరిగే నష్టంపై సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డికి బీజేపీ నేతలు విజ్ఞప్తి




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :**

రాపూర్ మండలం విభజనలో కండలేరు డ్యామ్‌ను కోల్పోతాం. దాని ప్రభావం పొదలకూరు

-మిగతా 2లో

## శాంతి నగర్‌లో వైభవంగా అయ్యప్ప పడిపూజ

08లో



### అనుకూలమైనవారికి అందించేందుకే..

## మెడికల్‌కాలేజీల ప్రవేటీకరణ

- పోరాటాలు సాగిస్తాం
- ప్రవేటీకరణను ఎండగడతాం
- సంతకాలు సేకరించాం : వైసీపీ నేతలు

6లో..

### ఇంటింటి చెత్త సేకరణ

## తప్పనిసరిగా చేయాలి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**

నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ నందన్ వారాంతపు సమీక్ష సమావేశంలో భాగంగా పారిశుద్ధ్య సిబ్బందితో కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా పారిశుద్ధ్య సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. నగరపాలక సంస్థ కార్యాలయంకు చెల్లించవలసిన ట్రేడ్స్ లైసెన్సు బకాయిల వసూళ్లు వేగవంతం చేయమని సిబ్బందిని ఆదేశించారు. నూతనంగా ఏర్పాటు చేసుకున్నటువంటి కమర్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రతి అంగడిని ట్రేడ్ లైసెన్స్ పరిధిలోకి తీసుకురావాలని ఆదేశించారు. పారిశుద్ధ్య సిబ్బంది ప్రతిరోజు క్రమం తప్పకుండా హాజరయ్యేలా

-మిగతా 2లో

# ఆంగ్ల బోధనకు నూతనోత్సాహంపై ఉపాధ్యాయులకు శిక్షణ

**ంతోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థుల్లో ఆంగ్ల భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కరడి పాథ్ విద్యా సంస్థ, ఎస్ఈఐఎల్ సంస్థ సామాజిక సేవా నిధుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. మండలంలోని 13 పాఠశాలలకు శ్రవణ-దృశ్య పరికరాలు, మాయాజాల ఆంగ్ల కార్యక్రమాన్ని అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిక్షణ కోసం ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల నుండి మొత్తం ఇరవై ఎనిమిది మంది ఉపాధ్యాయులను ఎంపిక చేసినట్లు మండల విద్యా అధికారి వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. విద్యార్థుల్లో ఆంగ్ల నైపుణ్యాల పెంపుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.




కార్యక్రమంలో కరడి పాథ్ సంస్థ జాతీయ నిర్వాహకుడు దివాకర్, సంస్థ ప్రతినిధి కరణ్, ఎస్ఈఐఎల్ సంస్థ ప్రతినిధులు వేణు, సదాశివరెడ్డి, ఆమనీ ఈ కార్యక్రమం లక్ష్యాలు, ప్రయోజనాలను వివరించారు. తరగతి గదుల్లో ఆంగ్ల బోధన మరింత మెరుగుపడేందుకు ఈ శిక్షణ దోహదం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రియాజ్ అహ్మద్, శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆత్మకూరుకు నదుల వరదగా నిధుల ప్రవాహం

*(మొదటి పేజీ తరువాయి)*

అతిథిగృహానికి 1.7కోట్ల రూపాయల నిధులు సాధించి శంఖుస్థాపన గావించగా పనులు జరుగుతున్నాయి. ఆర్అండ్‌బి అతిథిగృహం నిర్మాణం నిలిచిపోయి ఉండగా నిధులు సాధించి పూర్తిచేయించి ప్రారంభింపజేశారు. ఆత్మకూరు మున్సిపాలిటీలో తాగునీరు, రోడ్డు, డ్రైనేజిలకు దాదాపు 65కోట్ల రూపాయలు సాధించారు. నిలిచిపోయి ఉన్న సోమశిల హైలెవెల్‌కెనాల్ నిర్మాణాలు, సోమశిల ప్రాజెక్టు అప్రాన్‌పనులకు నిధులు అధికంగా సాధించి ప్రారంభింపజేశారు. నియోజకవర్గంలో సిమెంటురోడ్ల నిర్మాణానికి కోట్లాదిరూపాయలను ఉపాధిహామీపథకం ద్వారా మంత్రి ఆనం సాధించగా ఇప్పటికే అనేక రోడ్ల నిర్మాణాలు పూర్తికాగా పలురోడ్లు నిర్మాణంలో ఉన్నాయి. చెరువులు, కాలువల అభివృద్ధికి దాదాపు 100కోట్ల రూపాయలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఆత్మకూరులో ఆయన మంజూరు చేయించిన 100పడకల హాస్పిటల్ ఆయన ప్రతిపాదన,కృషితో జిల్లా వైద్యశాలగా అప్‌గ్రేడ్ కాగా అన్నీ వసతులు సమకూర్చలేదని ముఖ్యమంత్రి, వైద్యశాఖా మంత్రి దృష్టికి తీసుకెళ్ళి 300పడకల హాస్పటల్‌గా అభివృద్ధి చేసేందుకు తీవ్రంగా కృషిచేస్తున్నారు. బైపాస్‌రోడ్డు విస్తరణ, డివైడర్లు, సెంట్రల్‌లైటింగ్, వాకింగ్‌ట్రాక్స్ ఏర్పాటుకు దాదాపు 7కోట్ల రూపాయలు సాధించి పనులు జరుగుతుండగా మరో 2కోట్లు కూడా సాధిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పడిన ఈ అతికొద్ది సమయంలోనే ముఖ్యమంత్రిని 2దపాలు ఆత్మకూరు నియోజకవర్గానికి రప్పించి పలు అభివృద్ధి పనులకు శ్రీకారంచుట్టడంతోపాటు పలు హామీలు పొందారు. ఐదారు మంది మంత్రులను ఆత్మకూరుకు రప్పించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఆత్మకూరుకు రప్పించి నారంపేటవద్ద పారిశ్రామికపార్కును ప్రారంభింపజేయడంతో అనేక పరిశ్రమాలు ఇక్కడ ఏర్పాటుకు అవకాశం ఏర్పడడంతోపాటు ముఖ్యమంత్రి హామీ కూడా లభించింది. దాంతో పరిశ్రమలు రాగవలన్న విశ్వాసం, వేలాదిమంది నిరుద్యోగయువతకు ఉద్యోగావకాశాలు లబించగలవన్న నమ్మకం జనాల్లో బలంగా ఏర్పడింది. నడికుడి-శ్రీకాళహస్తి రైలుమార్గం నత్తనడకన ఉండగా మంత్రి ఆనం దృష్టిసారించారు. త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేయగా ముఖ్యమంత్రి కూడా ఇటీవల ఆత్మకూరులో హామీ ఇచ్చారు. ఆత్మకూరు చెరువువద్ద సుందరీకరణకు, పట్టణం శివార్లలో బైపాస్‌రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయించి ప్రభుత్వం నుండి నిధులు సాధించే యత్నంలో మంత్రి రామనారాయణరెడ్డి ఉన్నారు. పట్టణ బైపాస్‌రోడ్డు విస్తరణకు ఆయన 6.5కోట్ల రూపాయలు నిధులు సాధించగా టెండర్‌పూర్తయి పనులు ప్రారంభమయ్యాయి. దాదాపు 130 దేవాలయాల అభివృద్ధికి దాదాపు 7కోట్లు, 10 విద్యాసంస్థల అభివృద్ధికి 1.03కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించారు. గత 10సంవత్సరాలుగా ఆత్మకూరులో ఎలాంటి అభివృద్ధి లేకుండా ఉన్న విషయం తెల్సిందే కాగా గతంలో నారంపేట వద్ద ఒక పరిశ్రమ ఏర్పాటు అంటూ శిలాఫలకం వైసిపి ప్రభుత్వం వేసినా ఆ పరిశ్రమను అప్పటి ముఖ్యమంత్రి తమ స్వంత జిల్లా కడపజిల్లాకు తరలించుకోవడం తెల్పిందేకాగా రామనారాయణరెడ్డి నారంపేట పార్కును అభివృద్ధి చేయించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుచేతులమీదుగా ప్రారంభించి పలు పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని సాక్షాత్తు ముఖ్యమంత్రితోనే హామీ ఇప్పించారు. అభివృద్ధిప్రధాతగా పేరుగాంచిన ఆనం రామనారాయణరెడ్డి ఈఏడాది కాలంలోనే చేస్తున్న కృషి, పట్టుదల, సంకల్పం, లక్ష్యం చూస్తుంటే ఆత్మకూరు అభివృద్ధిని గతంలో పరుగులు తీయించిన మంత్రి నేడు ప్రగతిని పట్టాలెక్కిస్తున్నారని, ఇక స్పీడందుకుంటుందని, అనూహ్యంగా ఆత్మకూరు అభివృద్ధి సాధ్యమవుతుందని సర్వత్రా భావిస్తున్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీ, నియోజకవర్గంలోని ఆత్మకూరు, అనంతసాగరం, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల, మర్రిపాడు మండలాలు జనాలు ఆశించినదానికన్నా మరింతగా అభివృద్ధి సాధ్యమని అందరూ ఎంతో విశ్వాసంగా ఉన్నారు. ఆయన పార్టీపరంగా సభ్యత్వనమోదు, ఇతర పార్టీ కార్యకలాపాల్లో ప్రత్యేకంగా శ్రద్ధచూపుతూ రాష్ట్రంలోనే ద్వితియ స్థానంపొందారు. ఆయనకు దేవాదాయశాఖను ముఖ్యమంత్రి అప్పగించగా నిరంతరం పర్యటిస్తూ రాష్ట్ర అధికారులతో సమీక్షిస్తూ పలు సంస్కరణలు, నిర్ణయాలు తదితరాలతో ఆయన బాధ్యతలను 100శాతం నిర్వహించారన్న పరిస్థితి అటు ప్రభుత్వ అధినేత వద్ద రికార్డు అయిందని కూడా తెలుస్తోంది. ఏదేమైనా ఆత్మకూరు అభివృద్ధి అంటే ఆనంతో సాధ్యం అన్న నానుడి నిజం కాగలదని సర్వత్రా భావిస్తున్నారు.

# విభజన వలన సర్వేపల్లి అసెంబ్లీకి నష్టం ఎక్కువ

*(మొదటి పేజీ తరువాయి)*



మనుబోలు మండలాలపై నష్ట ప్రభావం ఎక్కువగా ఉంటుంది. కండలేరు డ్యామ్ లో- లెవెల్ కెనాల్ మీద ఆధార పడిన పులికల్లు వామింటపర్తి. దేగపూడి, ఇనుకుర్తి, కొనగలురు, రామాపురం, ముదిగేడు, దేవర వేమూరు, బిరదవోలు బ్రాహ్మణపల్లి, మనుబోలు మండలంలోని రాజోలుపాడు, చెర్లోపల్లి, వీరంపల్లి, మడమానూరు, మనుబోలు. బద్వేలు, పిడూరు, పిడురుపాలెం, కొలనుకుదురు, వెంకన్నపాలెం, కటువపల్లి, బండేపల్లి, గ్రామాల రైతులు కరువు సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారు. హై లెవెల్ కెనాల్ నుండి నీరు అందే గాలిపాలెం. ఎర్రగుంటపాలెం, మొగలూరు. కనుపర్తి, అల్లూర్తి, పొదలకూరు. తోడేరు, అయ్యగారుపాలెం, మరుపూరు, గ్రామాలు, వెంకటాచల మండలంలోని పాలిచెర్లపాడు, కందలపాడు గ్రామాలలో కరువు సమయంలో నీటి ఎద్దడి తప్పనిసరిగా ఏర్పడుతుంది. నీటి లభ్యత తక్కువగా ఉన్నప్పుడు రాయలసీమ తెలంగాణ కాలువలకు నీరు విడుదల చేసే రాజోలు బండ డైవర్షన్ వద్ద రాయలసీమ తెలంగాణ రైతుల పోలీసులు మోహరింపు. చూస్తూనే ఉన్నాము. ఆంధ్ర - తెలంగాణలకు ఉమ్మడి ప్రాజెక్టుగా ఉన్న నాగార్జునసాగర్ పై నీటి కోసం ఇరు రాష్ట్రాల పోలీసులు ఘర్షణ పడిన విధానాన్ని చూసాం.. ఘర్షణ పరిస్థితులు తలెత్తకుండా మండలాల విభజనను ఆపివేయాలి. కండలేరు జలాశయ ముంపు గ్రామాల పునరావాస కేంద్రాలు పొదలకూరు నెల్లూరు రూరల్‌లో ఉన్నాయి. పునరావాస కేంద్రాల సమస్యలు 40 ఏళ్లుగా అపరిస్కృతం గానే ఉన్నాయి. అశాస్త్రయ మండలాల విభజన వలన కండలేరు ముంపు నిరుద్యోగుల సమస్య జనులమవుతుంది. నెల్లూరు జిల్లా నుండి మండలాలు విభజన జరగకుండా ప్రభుత్వ పెద్దలకు వివరించాలని రమేష్ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

## తుఫాన్‌తో దెబ్బతిన్న రోడ్డును పరిశీలన



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** దిత్వ తుఫాన్ ప్రభావంతో తిరుమలమ్మపాలెం గ్రామం చుట్టూ వరదనీరు ఉధృతంగా ప్రవహించి, బ్రిడ్జి సమీపంలోని రహదారి సుమారు 20 మీటర్ల మేర తీవ్రంగా దెబ్బతింది. నీరు తగ్గిన వెంటనే గ్రామస్తులు ప్రమాదకర పరిస్థితిని గుర్తించి అధికారులకు సమాచారం అందించారు. ఈ నేపథ్యంలో సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు, ఏఎంసీ డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు రోడ్డు పరిస్థితిని సమీక్షించారు.ఈ సందర్భంగా బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ.. రోడ్డు పూర్తిగా కోసుకుపోయి ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఉన్నందున వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టేలా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికు వివరించామని తెలిపారు. ప్రజల సమస్యలను పట్టించుకునే ఈ ప్రభుత్వం 'చేతల ప్రభుత్వం, మాటల ప్రభుత్వం కాదు' అని పేర్కొన్నారు. తిరుమలమ్మపాలెం గ్రామస్తులకు రాకపోకలకు ఇబ్బందులు లేకుండా అత్యవసరంగా రహదారి పునరుద్ధరణ చేపడతామని హామీ ఇచ్చారు.

## రాష్ట్రస్థాయి కౌశల్ క్విజ్ పోటీలకు హై స్కూల్ విద్యార్థులు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రస్థాయి కౌశల్ క్విజ్ పోటీలకు బ్రహ్మదేవి జడ్పీ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థి ఎంపిక అయినారు. ఈనెల 27వ తేదీన తిరుపతి నగరంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కౌశల్ క్విజ్ పోటీలకు విద్యార్థులు హాజరవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ బ్రహ్మదేవి జడ్పీ హైస్కూల్‌కు చెందిన 8, 9 తరగతుల విద్యార్థిని, విద్యార్థి చిలకపాటి నిహారిక, మన్నేపల్లి శ్రీ చందన్ పవన్ పోటీల్లో పాల్గొంటారని ఉపాధ్యాయులు బుధవారం **మేజర్‌న్యూస్**కు తెలియజేశారు. ఈ విద్యార్థులను హైస్కూల్ హెడ్మాస్టర్ టాన్యాతో సహచర ఉపాధ్యాయుల బృందం అభినందించారు. గడచిన నవంబర్ నెల నందు 28వ తేదీన జిల్లా స్థాయిలో కౌశల్ అంతర్జాలం కాంపిటేషన్ పోటీల్లో ఈ విద్యార్థులు విజయం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు హెడ్మాస్టర్ తెలియజేశారు. తమ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎదగడం చాలా సంతోషకరంగా ఉందని గైడ్ టీచర్ ఫణి కుమార్, ఉపాధ్యాయులు షాహినా పర్వీన్, మహేశ్వర్‌రెడ్డి, తిరుపాలు సహకరించినట్లు పేర్కొన్నారు.

## ఇంటింటి చెత్త సేకరణ తప్పనిసరిగా చేయాలి



*(మొదటి పేజీ తరువాయి)*

తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. సచివాలయ పరిధిలోని ప్రతి రోడ్డు నందు వైర్లు, చెత్తగుట్టలు, సిల్ట్ తీసిన మట్టి, చెత్త కుప్పలు, ఎటువంటి ఉపయోగంలో లేని పరికరాలు లేకుండా రోడ్లు శుభ్రంగా ఉండునట్లు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణ అనుగుణంగా నడుచుకోని వ్యాపారస్తులకు ఫైన్ విధించవలసినదిగా సిబ్బందిని ఉద్దేశించి ఆదేశించారు. డోర్ టు డోర్ చెత్త కలెక్షన్లను విధిగా నిర్వహించాలని ఈ సందర్భంగా పారిశుద్ధ్య సిబ్బందిని ఉద్దేశించి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కనకాద్రి, వెటర్నరీ డాక్టర్ మదన్మోహన్, టీపీఆర్ఓ వాసుబాబు, మలేరియా విభాగం డాక్టర్ జిజియా, సానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కూటమి మోసాలను ప్రజలు గమనిస్తున్నారు..

## కోటి సంతకాల సేకరణకు ప్రజల్లో స్పందన : మేకపాటి రాజగోపాల్ రెడ్డి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమానికి ప్రజల్లో అనూహ్యస్పందన లభించిందని ఉదయగిరి వైసీపీ ఇన్చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం వైయస్సార్ సర్కిల్లో కోర్టు సంతకాల సేకరణ పత్రాలను నెల్లూరు జిల్లా పార్టీ కార్యాలయానికి తరలించే సందర్భంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 60వేలకు పైగా కోటి సంతకాల సేకరణ చేపట్టామన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తలపెట్టిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను రద్దు చేయాలని కోటి సంతకాల సేకరించి గవర్నర్కు అందచేయాలని లక్ష్యంతో కోటి సంతకాల సేకరణ నియోజకవర్గంలో పూర్తయిందని ప్రజల్లో అనూష స్పందనతోపాటు కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన హామీల్లో కూడా ఒక్కటి కూడా సంపూర్తిగా నిర్వర్తించలేదని ఆయన పేర్కొన్నారు. అనంతరం వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి కోటి సంతకాల వ్యాన్‌ను జెండా ఊపి ప్రారంభించారు కార్యకర్తల్లో కూడా స్పందన వచ్చిందన్నారు. రాబోయే కాలంలో జగన్మోహన్‌రెడ్డి మరల ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ఉదయగిరి వింజమూరు కలిగిరి జడ్పీటీసీలు మోడీ రామాంజనేయులు గణపం బాలకృష్ణారెడ్డి పావులూరి మాల్యాద్రిరెడ్డి మండల కన్వీనర్ కొండ రాజగోపాల్‌రెడ్డి వరికుంటపాడు కన్వీనర్ తిరుపతి నాయుడు కలిగిరి కన్వీనర్ రవీంద్రారెడ్డి దుత్తలూరు మండల కన్వీనర్ వాసుదేవ రెడ్డి మాజీ ఏఎంసి అలీ అహ్మద్ నెల్లూరు బిసి అధ్యక్షులు డేగ వంశీ నియోజకవర్గ టీఎస్ అధ్యక్షులు దస్తగిరి అహ్మద్ నాయకులు ఎంఎస్ సలీం రాములు పుణ్యముల ఎస్సీ సెల్ నాయకులు ఉన్నేమోదుల గురవయ్య పెంచలయ్య కారుదుంప వెంకటరమణ తిరుపతిరెడ్డి అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలు, వామపక్షాలతో ఆర్డీఓ సమీక్ష



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో రిజిస్ట్రేషన్ అధికారి కార్యాలయంలో నిర్వహించిన పొలిటికల్ పార్టీ మీటింగ్ లో భాగంగా చివరిగా ఓటర్ లిస్ట్ ను విడుదల చేసిన తర్వాత ఇప్పటివరకు కొత్తగా చేర్చిన ఓటర్ల సంఖ్య ఓటర్ లిస్టులో మరణించిన వ్యక్తులను డీలేషన్ వివరాల యొక్క సరిచేడాలు పార్టీల ప్రతినిధులకు కావలి ఎలక్ట్రాని రిజిస్ట్రేషన్ అధికారి వివరించారు. అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధులను ఎలాంటి సమస్యలు ఉన్నాయో అడిగి వారి వద్ద నుంచి సమాచారాన్ని తీసుకున్నారు. వెంగళరావునగర్ ప్రాంతంలో బౌండరీలు సరిగా లేకపోవడం వల్ల ఓటర్లను గుర్తించడం కష్టంగా ఉందని వారు తెలియజేశారు. ఈ అంశంపై ఆర్డిఓ వంశీకృష్ణ స్పందిస్తూ వెంగళరావునగర్ ప్రాంతాల్లోని బౌండరీలను సరైన విధంగా సరిచేసే చర్యలు తీసుకుంటామని, అలాగే ఓటర్ల గుర్తింపులో స్వస్థత కోసం సంబంధిత పోలింగ్ స్టేషన్లకు ఓటర్లను బదిలీ ప్రక్రియ తీసుకుంటామని కూడా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది, ప్రజలు, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కోర్టు భవన సముదాయంలో మానవహక్కుల దినోత్సవం




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి మండల న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కావలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ చర్చ్ ఈ సుధాకర్ రావు, అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జి.విక్రమ్ సిహ స్పెషల్ మెజిస్ట్రేట్ పరుశురాం హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఈ.సుధాకర్ మాట్లాడుతూ.. సమాజంలో మానవుని జీవితాన్ని గౌరవప్రదంగా, భద్రంగా, స్వేచ్ఛగా జీవితం కలిగించే పరిస్థితుల్ని కల్పించడానికి అందరికీ సమాన అవకాశాలు కల్పించడానికి సమాజ స్థాపనకు ఐక్యరాజ్యసమితి 1948 సంవత్సరం డిసెంబర్ 10వ తేదీన మానవ హక్కుల గురు ప్రవేశపెట్టారు అలాగే జాతి, వర్గ లింగ, భేదాభిప్రాయాలు లేకుండా అందరికీ సమానత్వం అందించేందుకు ఈ హక్కులు ఉపయోగపడతాయని క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది జి.మాల్యాద్రి, ఏ.జగన్మోహన్, ఏపీపీ మృదుల, లీగల్ ఎయిడ్ మెంబెర్ ఐ.సాయిప్రసాద్ లోకదాల సభ్యులు మాలకొండ రెడ్డి, న్యాయవాదుల సంఘం జనరల్ సెక్రటరీ రిషి కుమార్ ఇతర సీనియర్, జూనియర్, న్యాయవాదులు కోట్లు సిబ్బంది కక్ష దారులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో కోటి సంతకాల సేకరణ



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో గత వైసిపి ప్రభుత్వంలో నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రోత్సహించిన ఎన్డీఏ గవర్నమెంట్ ప్రవేటీకరణను వ్యతిరేకిస్తూ, కావలి నియోజకవర్గం సంతకాల సేకరణ విజయవంతంగా నిర్వహించబడింది. పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ప్రవేట్ మెడికల్ విద్యను దూరం కాకూడదని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చరిత్రలో గతంలో ఎప్పుడు లేని విధంగా స్వచ్ఛందంగా ప్రజలు ఒక ఉద్యమం లాగా సంతకాలు చేశారు. కావలి నియోజకవర్గంలో కూడా అన్ని మండలాల నుండి కోటి సంతకాల సేకరణకు మద్దతుగా వేలాదిగా సంతకాలు సేకరించారు. బుధవారం నియోజకవర్గ కేంద్రమైన కావలిలోని వైయస్సార్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కావలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాలతో భారీ ర్యాలీగా జిల్లా పార్టీ కార్యాలయానికి ఈ సంతకాల సేకరణ పంపే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గం అన్ని మండలాల కన్వీనర్లు వైఎస్ఆర్సిపి జడ్పిటిసిలు, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

## పార్కును పరిశీలించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ దైనందిన నగర పర్యటనలో భాగంగా స్థానిక రంగనాయకులపేటలోని పినాకిని పార్కును ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. స్థానికంగా పార్కు మార్గంలో జరుగుతున్న డ్రైన్ కాలువలు, కల్వర్టుల నిర్మాణ పనులను పరిశీలించి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పార్కు లోపల జరుగుతున్న అభివృద్ధి పనులలో భాగంగా ఇసుక లెవలింగ్, ఇతర పనులను కమిషనర్ పర్యవేక్షించారు. నిర్దేశించిన సమయానికి పార్కులో అన్ని మౌలిక సదుపాయాలు, వసతులు, ఆహ్లాదకరమైన వాతావరణం వచ్చేలా పచ్చదనం, మొక్కల పెంపకం, చిన్నపిల్లల ఆట వస్తువులు తదితర వాటిని ఏర్పాటు చేసి పార్కును పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఈఈ రహంతు జానీ, శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సంజీవరాజు మృతి బాధాకరం : మాజీ ఎమ్మెల్యే



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని జీ.చెరువుపల్లి పంచాయతీ సంజీవరాజుపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ భడభాగ్ని సంజీవరాజు మృతి బాధాకరమని మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్రెడ్డి, వారి సతీమణి, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి శాంతికుమారిలు పేర్కొన్నారు. బుధవారం వారు సంజీవరాజుపల్లి గ్రామానికి చేరుకుని భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామ ర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. సంజీవరాజు కుటుంబంతో తమకున్న అనుబంధం మరులేనిదన్నారు. ఈ సందర్భంగా కుటుంబానికి రూ.50 వేలు ఆర్థికసాయం అందజేసి ధైర్యంగా ఉండాలని, మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## ఉత్తర క్రియలకు హాజరైన ఎమ్మెల్యే కావ్య



**జలదంకి, మేజర్‌న్యూస్ :** టీడీపీ నాయకులు గొట్టిపాటి ప్రసాద్ నాయుడు ఉత్తర క్రియలకు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. బుధవారం జలదంకి మండలంలోని చింతలపాలెం గ్రామంలో కార్యక్రమాలు జరుగుగా ప్రసాద్ నాయుడు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. దాదాపు గంటసేపు అక్కడే ఉండి ప్రసాద్ నాయుడు అనుచరులలో ధైర్యాన్ని నింపారు. ప్రసాద్ నాయుడు కుటుంబానికి అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.

# దిత్వా తుఫాతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి



**కోవూరు మేజర్‌న్యూస్ :** నియోజకవర్గంలోని అనేక గ్రామాలలో నెలకొని ఉన్న మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వ యంత్రాంగం కృషి చేయాలి. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నందిపోగు రమణయ్య డిమాండ్. రాష్ట్రవ్యాప్తంగా మెంత దిత్వ తుఫాన్ల వలన నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఐ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఇచ్చిన రాష్ట్ర సమితుల పిలుపులో భాగంగా కోవూరులో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి తహసిల్దార్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నంది పోగు రమణయ్య ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి.లీలామోహన్‌లు మాట్లాడుతూ.. జిల్లాలో ప్రధానంగా నియోజకవర్గంలో దిత్వ తుఫాను వలన చాలా గ్రామాలులో నార్లు పోసుకున్న రైతులకు వర్షాల కారణంగా నార్లు మొత్తం వరదలకు కొట్టుకుపోవడం వలన ప్రభుత్వ యంత్రాంగం కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఆయా గ్రామాలలో సర్వే నిర్వహించి రైతులకు తిరిగి నార్లు పోసుకునేందుకు విత్తనాలను పంపిణీ చేయవలసిందిగా డిమాండ్ చేశారు. అదేవిధంగా రామ్నాథ్ పురంలోని నెలకొని ఉన్న సిమెంట్ రోడ్లు ట్రాన్స్ఫార్మర్ అదేవిధంగా గ్రామానికి ఆనుకొని పోతున్న వేగూరు కాలువకు మూడు అడుగుల రోడ్డును నిర్మించి వరదలు వచ్చినప్పుడు ఇబ్బంది పడుతున్న గ్రామాన్ని కాపాడాల్సిందిగా తహసిల్దార్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఆయన సానుకూలంగా స్పందించి రేపే ఆ గ్రామాన్ని సందర్శిస్తానని అక్కడ ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అక్కడనుండి పంచాయతీ ఆఫీసు వద్దకు ర్యాలీగా వెళ్లి కొవూరులో ఉన్నటువంటి పెళ్లపూరు కాలనీలో స్కూలుకు చుట్టూ అపరిశుభ్రంగా ఉన్నటువంటి ప్రదేశాన్ని శుభ్రం చేయాలని అదేవిధంగా సైడ్ కాలువలు నిర్మించాలని ముఖ్యంగా అంగన్వాడి స్కూల్ దగ్గర ఉన్న సైడ్ కాలువకునాప రాళ్లు పరచాలని పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అనేక హామీలను తుంగలో తొక్కి ప్రజలను మభ్య పెట్టడంతోపాటు జిల్లా రైతాంగాన్ని తీవ్రంగా వేధిస్తున్న యూరియా కొరతను అధికారులు గుర్తించి ప్రైవేట్ వ్యక్తులు బ్లాక్లో అమ్ముతున్న విధానాన్ని అరికట్టి అర్హులైన రైతులకు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు అదేవిధంగా కోవూరు నియోజకవర్గంలోని అనేక ప్రాంతాలలో కాలువ పూడికతీతలు తీసి కాలువలులో నీరు సరిగా ప్రవహించే విధంగా అధికార యంత్రాంగం చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గుది విజయ్ కుమార్ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దండూరి కామేశ్వరరావు లక్ష్మయ్య శ్రీనివాసులు రామానాయుడు విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మెప్మా ఆర్పీలకు సామర్థ్యాల పెంపుపై శిక్షణ కార్యక్రమం



**కావలి, మేజర్‌న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వారి ఆదేశాల మేరకు బుధవారం కావలి పురపాలక సంఘం కౌన్సిల్ కార్యాలయం నందు కావలి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఆర్పిలకు వారి సామర్థ్యాల పెంపుపై శిక్షణా కార్యక్రమాన్ని స్వచ్ఛంద కార్పొరేషన్ వారు నియమించిన నాలెడ్జ్ పార్ట్నర్స్ అయినా ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ వారు ఈ కార్యక్రమాన్ని సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఘన వ్యర్థాల నిర్వహణ పురపాలక సంఘంనందు ఎంతో కీలకమైనవి చెత్త నుండి సంపదను సృష్టించుటకు ఇది ఒక మంచి గొప్ప అవకాశం అని వీటి గురించి క్షుణ్ణంగా తెలుసుకొని అవలంబిస్తే మంచి వృద్ధిని పొందవచ్చునని తెలిపారు. ప్రతి ఒక్కరూ నిబద్ధతతో అభ్యసించాలని వారు కోరారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ కావలిగా తీర్చిదిద్దాలంటే అందరూ చెత్తను వేరు చేసి మీ దగ్గర మీ గృహం వరకు వచ్చు పారిశుద్ధ్య కార్మికులు తడి చెత్త, పొడి చెత్త, వేరు చేసి వారికి అందించాలని స్వచ్ఛత విషయంలో అందరూ బాధ్యత తీసుకుంటే స్వచ్ఛ కావలిగా తీర్చిదిద్దవచ్చని వారు తెలిపారు. కావలి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచినప్పుడు అంటూ వ్యాధులు రోగాలను భారీ నుండి రక్షింపబడతారని అలాగే రాబోవు తరానికి మంచి ఆరోగ్యవంతమైన కావలి పట్టణంగా తీర్చిదిద్దేందుకు సహకరించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో వార్డులో ఏ విధంగా నిర్వహించాలి, ఎలా నిర్వహిస్తే ఈ వ్యర్థాలను పూర్తిగా చేయొచ్చు అనే అంశంపై క్షుణ్ణంగా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఎంఎస్డబ్ల్యు బల్క్ వేస్ట్ జనరేటర్, వేస్ట్ ప్రాసెసింగ్ టెక్నాలజీ, ఎంఎస్డబ్ల్యు రూల్స్ 2016 తదితర విషయాల పైన శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ నుండి రిసోర్స్ పర్సన్ ఆర్ రమాదేవి, జయమాదరిమ వి.తిరుపతిరావు పాల్గొని శిక్షణను ఇచ్చారు పురపాలక ప్రజల్లో మార్పు రావాలంటే ముందుగా ప్రవర్తనలో మార్పు రావాలని తెలిపారు. మున్సిపల్ కార్యాలయాన్ని ప్లాస్టిక్ ఫ్రీ జోన్‌గా ప్రకటిస్తూ గోడ పత్రికను విడుదల చేశారు. బుధవారం నుండి కార్యాలయంలో ప్లాస్టిక్ వాడరాదని, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ సహకారంతో సిబ్బందికి స్టీల్ వాటర్ బాటిల్ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది మెప్మా సిబ్బంది ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# 13న జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష




**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని మర్రిపాడు మండలం కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రవేశం పొందుటకు ఈనెల 13వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ కె.పార్వతి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2026-27వ విద్యా సంవత్సరంలో ఉమ్మడి నెల్లూరు నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతిలో ప్రవేశం పొందేందుకు ముందుగా దరఖాస్తు చేసుకొన్నవారికి ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నారు. జిల్లాలోని 20 కేంద్రాలలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నారు. ఈ ప్రవేశ పరీక్షకు 4174 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారు. విద్యార్థులు తమ తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకొనవలసిందిగా విద్యాలయ ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఈ ప్రవేశ పరీక్ష సమయం ఉదయం: 11:30 నుండి 1:30 వరకు ఉంటుందన్నారు. కావున విద్యార్థులందరూ 10:30 గంలకు సంబంధిత కేంద్రాలకు హాల్ టికెట్స్, ఆధార్ కార్డులను తీసుకొని తప్పని సరిగా హాజరు కావలసిందిగా కోరారు. ఎలాంటి సందేహాలున్నా 9346022106, 8985007588 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

# పల్స్ పోలియోను విజయవంతం చేయండి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఈనెల 21, 22, 23వ తేదీల్లో నిర్వహించే పల్సపోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గండిపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి శివకల్పన సూచించారు. బుధవారం స్థానిక పాత సామాజిక ఆరోగ్య కేంద్రంలో అంగన్వాడీ, వైద్యఆరోగ్య సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈనెల 21న పల్సపో లియో కేంద్రాల్లో, 22, 23వ తేదీల్లో ఇంటింటా తిరిగి 10-5 ఏళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. హైరిస్క్ ప్రాంతాలను గుర్తించి అక్కడ ఉండే చిన్నారులకు పోలియో చుక్కలు వేసేలా చూడాలన్నారు. ముందురోజు గ్రామాల్లో కార్యక్రమంపై దండోరా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్వి శివకుమారి. ఆరోగ్య పర్యవేక్షకులు అంకమ్మ, చెన్నయ్య, ట్రీటిమెంట్ ఆర్గనైజర్ బోగ్యం వెంకటేశ్వర్లు, వైద్యఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏవీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చెరుకూరి ఖాజా



**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర విద్యార్థి సంఘం (ఏవీఎస్) నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా చెరుకూరి ఖాజాని ఆంధ్ర విద్యార్థి సంఘం (ఏవీఎస్) రాష్ట్ర అధ్యక్షులు మల్లవరపు అశోక్ రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా నూతన ఏవీఎస్ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన చెరుకూరి ఖాజా మాట్లాడుతూ.. మెట్ట ప్రాంతమైన సీతారామపురం మండలం బస్నేనిపల్లి గ్రామానికి చెందిన తనకు ఎంతో నమ్మకంతో ఆంధ్ర విద్యార్థి సంఘం ఏవీఎస్ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు ఇచ్చిన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ తురకా ప్రసాద్‌కి, రాష్ట్ర అధ్యక్షులు మల్లవరపు అశోక్ రెడ్డికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానని,నెల్లూరు జిల్లాలో ఆంధ్ర విద్యార్థి సంఘం (ఏవీఎస్) అన్ని నియోజకవర్గాలలో విద్యార్థుల సమస్యలపై గళం వినిపించేలా పని చేస్తానని తెలియజేశారు.

# నేరాలు, ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** నేరాలు, ప్రమాదాలపై గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శుల నిత్యం అప్రమత్తంగా ఉంటూ ప్రజలను చైతన్యపర్చాలని ఉదయగిరి సీఐ ఎన్.వెంకటరావు సూచించారు. బుధవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో సర్కిల్ పరిధిలోని మహిళా సంరక్షణ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు అధికమయ్యాయన్నారు. ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా. తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తంగా చేస్తూ వాటి బారినపడకుండా చూడాలన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. అలాంటి వారిపై త కణమే సమాచారం అందించాలన్నారు. గ్రామాల్లో ఆసాంఘిక కార్యకలాపాలపై దృష్టిసారించడంతో ఉన్నతాధికారులకు సూచించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు కర్నాటి ఇం ద్రసేనారెడ్డి, ఆదిలక్ష్మీ, శివకృష్ణారెడ్డి, రఘునాధ్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అటల్ - మోదీ సుపరిపాలన యాత్రను విజయవంతం చేయండి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి వంశీ ధర్‌రెడ్డి మాట్లాడుతూ.. బిజెపి జాతీయ కమిటీ పిలుపుమేరకు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ నెల 11వ తేదీ నుంచి 25వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుప తలపెట్టిన అటల్ మోదీ సుపరిపాలన యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే పై సపరిపాలన యాత్రలో జిల్లా నలుమూలల నుంచి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. పై కార్యక్రమం డిసెంబర్ 15వ తారీకు ఉదయం తొమ్మిది గంటలకు స్థానిక అయ్యప్ప గుడి సెంటర్ నుంచి ప్రారంభమై అయ్యప్ప గుడి ఫ్లైఓవర్ బ్రిడ్జి మీద నుండి బీవి నగర్ సర్కిల్ కొండాయపాలెం గేట్ సర్కిల్ అన్నమయ్య సర్కిల్‌ల మీదగా ప్రయాణించి హరినాధపురం జంక్షన్ వద్ద జరుగు బహిరంగ సభతో కార్యక్రమం ముగుస్తుందని పై కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వైద్య విద్య సామాజిక కుటుంబ ఆరోగ్య శాఖ మాత్యులు వై.సత్యకుమార్, ఇతర రాష్ట్ర జాతీయ నాయకులు పాల్గొంటారని అలాగే కూటమికి సంబంధించిన పార్టీల నాయకులు పై కార్యక్రమంలో పాల్గొంటారని తెలియజేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ.. అటల్ మోడీ సుపరిపాలన నెల్లూరు జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని జిల్లాలో మును పెన్నడూ జరగని విధంగా జిల్లా నలుమూలల నుంచి కార్యకర్తలు విచ్చేసి వేలాది బైకులతో ర్యాలీ నిర్వహించాలని దీనికోసం యువత పెద్ద ఎత్తున కృషి చేయాలని అలాగే కార్యక్రమాన్ని గూర్చి గ్రామ గ్రామాలలో కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిం చాలని, అదే స్థాయిలో అన్ని వర్గాల ప్రజల నుండి జన సమీకరణ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర జిల్లా సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ జిల్లా కార్యాలయం ద్వారా కుట్టుమిషన్, వీల్‌చైర్ పంపిణీ



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ జిల్లా కార్యాలయం ఆధ్వర్యంలో కుట్టుమిషన్, వీల్‌చైర్ పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాలు, ఉరుములు మెరుపుల కారణంగా నష్టపోయిన 19వ డివిజన్‌కు చెందిన వీర మహిళ శ్రీమతి దుంపల వాణి గారి కుట్టుమిషన్, ఎలక్ట్రిక్ మీటర్లు పాడైపోవడంతో, ఆమె తిరిగి జీవనోపాధి కొనసాగించేందుకు అవసరమైన కుట్టుమిషన్ కొనుగోలుకు పార్టీ తరఫున ఆర్థిక సహాయం అందజేశారు. మహిళల అభివృద్ధి కోసం జనసేన ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నాయకులు ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా గాంధీనగర్ భాషా కుమారుడు మొహిద్దీన్, న్యూరాలజీ సమస్యల కారణంగా నడవలేని స్థితిలో ఉండటంతో, అతని రోజువారీ జీవనానికి అత్యవసరంగా అవసరమైన లిలివీల్‌చైర్‌ను జనసేన పార్టీ అందజేసింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ.. ఈ సహాయం కుటుంబానికి ఎంతో అవసరమని అలాగే, ప్రజల సమస్యలను గుర్తించి, అవసరమైనచోట తక్షణమే స్పందించడం జనసేన పార్టీ ధ్యేయమన్నారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తి ప్రతి సేవా కార్యక్రమానికి ప్రేరణగా నిలుస్తోంది. సామాజిక సేవలో జనసేన ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అద్భుతంగా పని చేస్తుందని దేవాదాయ శాఖా మంత్రి ఆనంరామనారాయణ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, పురపాలక శాఖా మాత్యులు పొంగూరు నారాయణ డ్రైనేజీ షిల్ట్ తీయించినందున నెల్లూరు నగరం ముంపుకు గురికాలేదని తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో నాయకులు, గునుకుల కిషోర్, శేఖర్ రెడ్డి, రవికుమార్, కృష్ణారెడ్డి, ఈగి సురేష్ (ఏఎంసీ) డైరెక్టర్, గుర్రం కిషోర్, కాకు మురళి, దాసరి పాలయ్య, శాన్వాజ్, వర్షాచలం రాజేష్, దివాణం సురేష్, పేనేటి శ్రీకాంత్, బాలు, పవన్ యాదవ్, హేమచంద్ర, ప్రశాంత్, వర్షన్, వీరమహిళలు నందిని, వాణి, శాంతి కళ, కామాక్షి, ప్రమీల, రేణుక ఆఫీసు ఇన్‌ఛార్జ్ జమీర్ ఆత్మకూరు నియోజికవర్గ జనసేన నాయకులు చదలవాడ హరీష్, దాడి భాను, అక్బర్ తదితరులు భాగస్వామలయ్యారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలన



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ స్థానిక సిరి సినిమా హాల్ సమీపంలోని నూతనంగా నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ప్రాంగణంలోని మరుగుదొడ్లు, ఇతర నిర్మాణ పనులను కమిషనర్ పరిశీలించి అధికారులకు వివిధ సూచనలు జారీ చేశారు. అనంతరం స్థానిక ఎస్ 2 సినిమా హాల్ సమీపంలో డ్రైను కాలువల నిర్వహణ తీరును పరిశీలించారు. రామలింగాపురం అండర్ బ్రిడ్జ సమీపంలోని పంపింగ్ హౌస్ తనిఖీ చేసి పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాహంతు జానీ, సిబ్బంది పాల్గొన్నారు.

## అండర్ బ్రిడ్జి పనులు సకాలంలో పూర్తి చేయండి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక ఆత్మకూరు బస్టాండ్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులను బుధవారం అధికారులతో కలిసి పరిశీలించారు. అండర్ బ్రిడ్జి ప్రాంతంలో డ్రైను కాలువల పైప్ లైన్లు ఏర్పాటు, తదితర అంశాలను పరిశీలించి అధికారులకు వివిధ సూచనలు జారీ చేశారు. నిర్దేశించిన సమయంలోపు అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేసి వాహనాల రాకపోకలకు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రహంతు జానీ, టౌన్ ప్లానింగ్ విభాగం సిటీ ప్లానర్ హిమబిందు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నెల్లూరు రూరల్‌లో సంతకాలు సేకరణ విజయవంతం

### జండా ఊపి వాహనాన్ని ప్రారంభించిన ఆనం దంపతులు

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటికరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో భాగంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం, 12వ డివిజన్, చింతారెడ్డిపాళెంలోని వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ కార్యాలయం నందు సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో డా బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి ప్రజాభిప్రాయ సంతకాల సేకరణ పత్రాలను పార్టీ జిల్లా కార్యాలయంకి ర్యాలీగా తరలించారు. ఈ కార్యక్రమానికి భారీగా వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. అనంతరం ముఖ్య అతిథిగా జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ జండా ఊపి సంతకాలు సేకరణ పత్రాలు తరలించే వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆనం విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 18 గ్రామాలు, 26 డివిజన్లో 60వేల పైగా సంతకాలు సేకరించడం జరిగిందని తెలియజేశారు. ఈ సంతకాల సేకరణలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడంపై ప్రజలు తీవ్రంగావ్యతిరేకిస్తున్నారు. ఈ ప్రైవేటీకరణ జరగకుండా ప్రభుత్వంపై వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి తీసుకురావడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరణ జరగనివ్వం అని పేర్కొన్నారు. అలాగే సంతకాల సేకరణకు సహకరించిన వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు, డివిజన్ ఇన్‌చార్జులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గం, రూరల్ మండలం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# నెల్లూరులో వైట్ గోల్డ్ నూతన బ్రాంచ్ ప్రారంభం



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** స్థానిక వేదాయపాలెం సెంటర్ దగ్గర వైట్ గోల్డ్ బులిటిన్ ప్రైవేట్ లిమిటెడ్ నూతన కార్యాలయాన్ని సింహపురి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ నూతన ప్రారంభోత్సవ క్లస్టర్ మేనేజర్ ఆనంద్ బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో రోజురోజుకి పెరుగుతున్న ఆర్థిక లావాదేవీలు, ఆర్థిక ఇబ్బందులు కారణంగా ఆయా సందర్భాన్ని బట్టి తప్పనిసరిగా బంగారాన్ని కుదవ పెట్టి తమ అవసరాలను తీర్చుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ క్రమంలో తీసుకున్న అప్పు తీర్చకపోగా, వినియోగదారులు కుదువబెట్టిన బంగారం తిరిగి పొందేందుకు వీలులేని పరిస్థితిలో ఆయా కంపెనీలు కుదువ పెట్టిన బంగారాన్ని అసలు వడ్డీతో కలిపి తీసుకోలేని పరిస్థితులు సామాన్య కుటుంబాలలో ఎదురవడం సహజమేనన్నారు. ఈ నేపథ్యంలో వినియోగ దారులు కుదువ బెట్టిన బంగారాన్ని విడిపించి ఏ రోజుకు ఆ రోజు నూతన బంగారం రేట్లతో సరిపోలుస్తూ వైట్ గోల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ, తాకట్టు నుండి విడిపించి సరసమైన రేట్లుకు కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంలో వినియోగదారుల వద్ద ఉన్న బంగారం క్యారెట్‌ను బట్టి బంగారం ధర నిర్ణయించి కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఇందుకుగాను వినియోగదారుల నుండి సర్వీస్‌లో ఖర్చుల కింద సాధారణ ఫీజులు వసూలు చేయబడతాయని తెలిపారు. నూతనంగా ప్రారంభించబడిన వైట్ గోల్డ్ బులిటిన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను సింహపురి ప్రజలు సందర్శించి ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ ఆఫ్ సేల్స్ మిథున్ శెట్టి, క్లస్టర్ మేనేజర్ ఆనంద్, మార్కెట్కి మేనేజర్ సునీల్, నెల్లూరు బ్రాంచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ టీఎఫ్ నూతన కార్యవర్గ కమిటీ ఏర్పాటు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పట్టణంలోని స్థానిక బాలుర ఉన్నత హైస్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గ కమిటీనీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ ఏర్పాటుకు జిల్లా అధ్యక్షులు సురేందర్ రెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఉపాధ్యాయులు సమస్యలను గాలికి వదిలేసిందని తమకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు. యాప్స్ భారం తగ్గించి, పని ఒత్తిడి నుండి విముక్తి కలిగించాలన్నారు.. పిల్లలకు నాణ్యమైన విద్యను అందించే దిశగా మాకు సరి అయినా సమయాన్ని కేటాయించాలని తెలియజేశారు. వింజమూరు మండలం నూతన కార్యవర్గం మొదటి ప్రతిపాదిత జాబితా గౌరవ అధ్యక్షులు ఓ శ్రీనివాస రాజు, అధ్యక్షుడు జెడ్ మోహన్ రెడ్డి అసోసియేట్ అధ్యక్షులు కే.తిరుమలరెడ్డి ఉపాధ్యక్షులు మదార్, టి.సరళకుమారి వి.వెంకటేశ్వర్లుప్రధాన కార్యదర్శి పి మాలకొండయ్య అదనపు కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, కార్యదర్శులు బి.శ్రీహరి, గోసువీర రాఘవులు సుందరయ్య, కామేశ్వరమ్మ, మహిళా కార్యదర్శులు పి.కల్పన, సి.సురేఖ, సిహెచ్ ప్రభావతి జె.వనజాక్షి కె.అరుణకుమారి డి ప్రదీప జి రజనీ విలాసిని కె వెంకట రమణమ్మ, కామేశ్వరమ్మ. జిల్లా కౌన్సిలర్లు టి.శ్రీనివాసరావు, వి.శివకోటారెడ్డి పి.మల్లికార్జున రావు పిరమణయ్య జి.నారాయణ డి.ప్రసాద్ యుప్రసాద్‌రెడ్డి పి.కొండారెడ్డి హాజరత్‌అమ్మ నియమించబడ్డారు. ఏపీటీఎఫ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత సమాజంగా నిర్మిద్దాం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా తోపాటు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని "డ్రగ్స్ రహిత సమాజంగా నిర్మిద్దాం' అని జనవిజ్ఞాన వేదిక నాయకులు వెల్లడించారు. బుధవారం నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేవీవీ జిల్లా అధ్యక్షులు ఎంవీ చలపతి మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లాలో డ్రగ్స్,గంజాయి లాంటి మత్తు పదార్థాలు వినియాగంతో యువత పక్క దారి పడుతున్నారు.ఇటీవలి కాలంలో నగరంలో గంజాయి మాఫియాకు బలి అయిన సంఘటనలు చూస్తే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఈ నెల 12వ తేదీ శుక్రవారం, ఉదయం 10 గంటలకు వెయ్యి మంది విద్యార్థులకు నగరంలోని కస్తూర్బా కళాక్షేత్రంలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జిల్లా ఎస్పీ అజిత వేజండ్ల, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఏం.ఎల్.సి కె లక్ష్మణ్ రావు పాల్గొంటారు అని తెలిపారు.పై కార్యక్రమంలో జేవీవీ నాయకులు డాక్టర్ శీను నాయక్, జేవీవీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ రఫీ, జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఏ.విజయకుమార్, నగర ప్రధాన కార్యదర్శి, సిహెచ్‌వి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం : మెడికవర్ హాస్పిటల్స్

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రజల ఆరోగ్య అవగాహనను పెంపొందించేందుకు నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్ తరఫున డిసెంబర్ 10వ తేదీ బుధవారం ఉదయం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కాకతీయ డిగ్రీ కాలేజ్, పొదలకూరులో ఈ శిబిరం జరుగింది. ఈ శిబిరంలో కార్డియాలజీ, జనరల్ మెడిసిన్, హేమటాలజీ, ఆంకాలజీ విభాగాల నిపుణుల ఉచిత కన్సల్టేషన్‌తోపాటు ఎత్తు, బరువు, జిఆర్‌బిఎస్, ఈసిజి, పాప్స్మియర్ (స్త్రీలకు), డాక్టర్ కన్సల్టేషన్ వంటి పలు పరీక్షలు నిర్వహించినారు.

# అనుకూలమైనవారికి అందించేందుకే.. మెడికల్‌కాలేజీల ప్రవేటీకరణ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** అనుకైలమైనవారికి అందించేందుకే కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజిలను ప్రవేటీకరణకు పూనుఉందని, వైద్యాన్ని, వైద్యవిద్యను కూటమి ప్రభుత్వం పేదలకు దూరం చేస్తుందని ఆత్మకూరు వైసిపి నాయకులు తీవ్రంగా విమర్శించారు. బుధవారం ఆత్మకూరులోని మేకపాటి విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైద్యకళాశాలల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పిలుపుమేరకు సేకరించిన కోటిసంతకాల ప్రతులను జిల్లాకేంద్రానికి పంపే కార్యక్రమంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈప్రతులతో కూడిన బాక్సులను ఒక ప్రత్యేకవాహనం ద్వారా నెల్లూరులోని వైసిపి జిల్లా కార్యాలయానికి తరలించారు. వైసిపి నాయకులు జెండాఊపి వాహనాన్ని తరలించారు. మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి సూచనలతో వైసిపి ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో నియోజకవర్గ వైసిపి పరిశీలకులు పేర్నాటి కోటేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా పేర్నాటి కోటేశ్వరరెడ్డి, జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, వైసిపి రాష్ట్ర మున్సిపల్ విభాగం ప్రధానకార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పులిమి రమేష్‌రెడ్డి, అనంతసాగరం మండలాధ్యక్షురాలు పెయ్యల సంపూర్ణమ్మ, నియోజకవర్గ వైసిపి పంచాయతీరాజ్‌సెల్ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ తమ అధినేత జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నసమయంలో రాష్ట్రానికి ఎన్నడూలేని విధంగా 17 ప్రభుత్వ మెడికల్‌కాలేజిలను సాధించారన్నారు. కాగా ప్రభుత్వం మెడికల్‌కాలేజిలను కూటమి ప్రభుత్వం ప్రవేటుపరం చేసేలా నిర్ణయించడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, తమ అధినేత జగన్మోహన్‌రెడ్డి, తమ నాయకుడు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశాలతో ఆత్మకూరు నియోజకవర్గంలో,మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో ఇంటింటా పర్యటించామని, ప్రవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సంతకాలద్వారా సేకరించామని, నేటి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించామని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పేదలకు వ్యతిరేకమని, తమ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని వైసిపినేత, ఆత్మకూరు నియోజకవర్గ పార్టీ పరిశీలకులు పేర్నాటి కోటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజిలను ప్రవేటీకరణకు కూటమి ప్రభుత్వం పూనుకోవడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈప్రవేటీకరణకు వ్యతిరేకంగా తాము పోరాటాలు సాగిస్తామని, అందులోభాగంగా తమ నేత జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు, మేకపాటి విక్రమ్‌రెడ్డి సూచనలతో కోటిసంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించి నియోజకవర్గంలో 60వేల సంతకాలు సేకరించామని, ఆయన పేర్కొన్నారు. నాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రాష్ట్రంలో పేదలందరికి కార్పోరేట్ విద్య, కార్పోరేట్ వైద్యం అందాలన్న సంకల్పంగా ఫీజ్‌రీయంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ పథకాలు అమలుచేశారని, ఆయన ఆశయసాధనకు వచ్చిన జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఈపథకాలను మరింతగా విస్తృతపరిచి అమలు చేశారని, నాడునేడు కార్యక్రమంలో విద్యాసంస్థలను రూపురేఖలు మార్చారని, ఇంగ్లీష్‌మీడియం ప్రవేశపెట్టారని, కార్పోరేట్ హాస్పిటల్స్‌లో సేవలతోపాటు గ్రామీణ హెల్త్‌క్లినిక్‌లు ఏర్పాటు చేశారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో అనాదిగా ఎన్నో ప్రభుత్వాలు వచ్చినా కేవలం 11మెడికల్‌కాలేజిలు మాత్రమే ఉండగా జగన్మోహన్‌రెడ్డి 17మెడికల్‌కాలేజిలను సాధించారని ఆయన వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ వైద్యకళాశాలలను ప్రవేటుకు దారాదత్తం చేయడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఉద్యమం సాగిస్తామని పేర్నాటి పేర్కొన్నారు.

### వైద్యకళాశాలల ప్రవేటీకరణ అన్యాయం

రాష్ట్రంలో ప్రభుత్వ వైద్యకళాశాలలను ప్రవేటీకరణకు కూటమి ప్రభుత్వం నిర్ణయించడం అత్యంత దుర్మార్గమని, అన్యాయమని, పేదలకు తీవ్ర నష్టదాయకమని, పేదవిద్యార్థులకు వైద్యవిద్యను దూరం చేయడమేనని, కూటమి ప్రభుత్వం చెప్పేవన్నీ అబద్ధాలేనని ప్రముఖ చిన్నపిల్లల వైద్యనిపుణులు, మాజీ జెడ్పిటిసి మెంబర్, జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య పేర్కొన్నారు. మెడికల్ కాలేజిలకు అనుబంధంగా సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్స్ కూడా ఉంటాయని, పేదలకు వైద్యవిద్య, వైద్యం లభిస్తాయని తమ నేత జగన్మోహన్‌రెడ్డి రికార్డుస్థాయిలో 17మెడికల్ కాలేజిలు సాధించారని ఆయన పేర్కొన్నారు. అలాంటి ప్రభుత్వ వైద్యకళాశాలలను ప్రవేటీకరణ గావించబూనడం అత్యంత విచారకరమన్నారు. పేదలకు వైద్యవిద్య అందనిద్రాక్షలాగా మారుతుంద న్నారు. ఈప్రవేటీకరణను తమ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. తమ అధినేత జగన్మోహన్‌రెడ్డిాదేశాలు, మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సూచనలతో సంతకాలు సేకరించి పంపుతున్నామని, భవిష్యత్తులో వారిచ్చే పిలుపుమేరకు తాము పోరాటాన్ని కొనసాగస్తామని డాక్టర్ ఆదిశేషయ్య పేర్కొన్నారు. సంతకాలసేకరణ ప్రతుల ప్రత్యేకవాహనంతో ఆర్టీసీ డిపోవరకు వారు ర్యాలీగా వెళ్ళి అక్కడనుండి వాహనాన్ని నెల్లూరుకు తరలించారు. ఈకార్యక్రమంలో మర్రిపాడు మండల వైసిపి అధ్యక్షుడు చెన్నువెంకటేశ్వర్లురెడ్డి, అనంతసాగరం మండల అధ్యక్షుడు బిజివేముల పిచ్చిరెడ్డి, సంగం మండల అధ్యక్షుడు పులగం శంకర్‌రెడ్డి, వైసిపి కౌన్సిలర్, వైసిపి మున్సిపల్ విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు చెరుకూరు కామాక్షయ్యనాయుడు, వైసిపి నాయకులు కూనం సుధాకర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, రఘునాథ్‌రెడ్డి,నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, జమ్మల సుబ్బారెడ్డి, తోడేటి మణి, కొండా చిన్న వెంకటేశ్వర్లు, కలామ్, పర్వీన్,పలువురు వైసిపి వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్ వద్ద 12న అంగన్వాడీ వర్కర్ల ధర్నాకు పిలుపు



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** టీపీ గూడూరు, ఇందుకూరుపేట ప్రాజెక్ట్ పరిధిలోని ముత్తుకూరు, ఇందుకూరుపేట మండలాల అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ తరపున 2025 డిసెంబర్ 12వ తేదీ శుక్రవారం నెల్లూరు జిల్లా కలెక్టరేట్ వద్ద జరగనున్న ధర్నాను విజయవంతం చేయాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు అంగన్వాడీ సెంటర్లను మూసివేసి ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌కు చేరుకోవాలని ప్రాజెక్ట్ కార్యదర్శి, సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా, బండి శౌరి కోరారు. నరుకూరు సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ అంగన్వాడీ మెయిన్ సెంటర్లుగా అప్‌డేట్ చేసిన 4687 మినీ సెంటర్లలో పనిచేస్తున్న మినీ వర్కర్లకు మెయిన్ వర్కర్లతో సమాన వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో మిగిలిన 1810 మినీ సెంటర్లను కూడా క్వాలిఫికేషన్ రీలాక్సేషన్ అందించి వెంటనే మెయిన్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. రాష్ట్ర క్యాబినెట్ 4687 మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చిన నిర్ణయాన్ని యూనియన్ అభినందించినప్పటికీ, దీనిలో కొంతమంది పదో తరగతి అర్హత ఉన్న మినీ వర్కర్లను పొందుపరచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదిహేనేళ్లుగా అడవీ ప్రాంతాలు, మారుమూల గ్రామాల్లో పేద గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణ, ప్రీ-స్కూల్ విద్య అందిస్తున్న మిగిలిన మినీ వర్కర్లను కూడా వెంటనే మెయిన్ సెంటర్లుగా మార్చాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. మునుపటి 42 రోజుల అంగన్వాడీ సమ్మె సమయంలో ప్రస్తుత ప్రభుత్వ నాయకులు ఇచ్చిన హామీలను ఇప్పుడు నెరవేర్చాల్సిన సమయం వచ్చిందని, వేతనాల పెంపు తక్షణమే అమలు చేయాలని వారు స్పష్టం చేశారు. మొత్తం 6497 మినీ అంగన్వాడీ సెంటర్లు రాష్ట్రవ్యాప్తంగా నడుస్తున్న నేపథ్యంలో అందరి వర్కర్లకు సమాన న్యాయం చేయాలని యూనియన్ సమగ్ర డిమాండ్ చేసింది. డిసెంబర్ 12వ తేదీన నెల్లూరు కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న ధర్నాను ఘన విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# రాపూరులో యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాలు




**రాపూరు, మేజర్‌న్యూస్ :** ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) స్వర్ణోత్సవ సంబరాలను మండల కేంద్రమైన రాపూరు పట్టణంలోని కొత్తపేట యుటిఎఫ్ భవన్‌లో బుధవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ భవన్ ఆవరణంలో రాపూరు మండల శాఖ ఆధ్వర్యంలో యూటీఎఫ్ జెండాను ఆవిష్కరించారు. యుటిఎఫ్ 50 వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో స్వర్ణోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ స్వర్ణోత్సవ సంబరాలలో మండలంలోని యుటిఎఫ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. యూనియన్ పతాకావిష్కరణ అనంతరం యూనియన్ సభ్యుల ఆత్మీయ సమావేశం జరిగింది ఈసమావేశంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల సమస్యలపై, యూనియన్ బలోపేతంపై సమగ్రంగా చర్చించారు.

### యుటీఎఫ్ రాపూరు నూతన కార్యవర్గం ఎన్నిక

యుటీఎఫ్ భవన్లో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండలశాఖ ఆద్వర్యంలో మండల మహాసభ నిర్వహణతోపాటుగా నూతన కార్యవర్గం ఎన్నికను నిర్వహించారు. ఎన్నికల పరిశీలకులు జిల్లా కార్యదర్శి ఎన్ రమణయ్య మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఆర్థిక బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గౌర వాద్యక్షులు పీ హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా మండలానికి వచ్చిన ఉపాద్యాయులు యుటీఎప్ భావజాలాన్ని సంఘ లక్ష్యాలను తెలుసుకుని ఉద్యమ స్ఫూర్తిని పొందాలని కోరారు. యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాలు నిర్వహణలో భాగంగా మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. గౌరవాద్యక్షులుగా పీ.హరిప్రసాద్‌రెడ్డి, అధ్యక్షుడుగా కుంచం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా ఏ.శివసాయి, కోశాధికారి కేవీబీ ప్రసాద్ తదితరులను యూనియన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఉపాద్యాయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కార లక్ష్యంగా రెవిన్యూ సదస్సు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మండల స్థాయిరెవిన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవిన్యూ సదస్సులు నిర్వహించబడుతున్నాయని కావలి ఆర్డిఓ ఎం.సన్నీ వంశీకృష్ణ తెలిపారు. బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ముందుగా సమాచారాన్ని మంగళవారం ప్రచార మాధ్యమాల ద్వారా మండల ప్రజలకు తెలియజేశారు. రెవెన్యూ సదస్సుకు మండలంలోని పంచాయతీలో నుండి పెద్ద ఎత్తున రెవెన్యూ సమస్యలపై ప్రజలు విచ్చేశారు. మధ్యాహ్నం వరకు ఆర్డిఓ తహసీల్దార్ రెండు వరుసలుగా ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. దాదాపుగా ప్రజలు నుండి పలుభూ సమస్యలపై వినతలు అందజేశారు. పలు భూములకు పట్టాలు మంజూరు చేయాలని ఆధార్ లింక్ చేయాలని దారి సమస్యలు ఫ్రీ హోల్డ్‌కు సంబం ధించి, సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి అర్జీ రిజిస్టర్ చేయబడుతుందని తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ సయ్యదహమిద్ ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి సర్పంచ్ నల్గొండ సృజన టిడిపి మండల అధ్యక్షులు గోడ నర్సారెడ్డి జెడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి డిప్యూటీ తహసిల్దార్ ఓబయ్య ఆర్ఐలు విఆర్వోలు సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.



## వివాహిత అనూష ఆత్మహత్య

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక వైకుంటపురంలో కుటుంబ కలహాల నిమిత్తం ఉరి వేసుకొని వివాహిక అనూష ఆత్మహత్య చేసుకున్నారు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నట్లు సమాచారం. అనూషకు ఇద్దరు ఆడపిల్లలు ఒకరు రెండో తరగతి మరొకరు ఐదో తరగతి చదువుతున్నారు. ఇంకా సమాచారం తెలియవలసి ఉంది.

# 17వ వార్డులో వైద్యశిబిరం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని 17వవార్డులో ఆవార్డుకు ప్రాతినిధ్యం వహిస్తున్న మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్ బుధవారం వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయించారు. ఇటీవల దిత్వా తుఫాన్ ప్రభావంతో భారీగా వర్షాలు కురవడంతో తగిన వైద్యసేవలను ప్రజలకు అందించేలా మున్సిపల్ చైర్‌పర్సన్, కమీషనర్‌ల సహకారంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయించారు. వార్డుప్రజలకు ఈశిబిరంలో వైద్య పరిక్షలు చేయించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేయించారు. రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచనలతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేయించానని సర్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడు కుటుంబానికి టీడీపీ నేత ఆర్థికసాయం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నువ్వురుపాడు పంచాయతీ పరిధిలోని అశ్వనీపురం ఎస్టీకాలనీకి చెందిన అయితా పెంచలయ్య(24) అనే యువకుడు అనారోగ్యంతో మృతిచెందాడు. నిరుపేదలై ఆ కుటుంబానికి మానవతాధృక్పథంతో నువ్వురుపాడు తెలుగు దేశం ప్రధానకార్యదర్శి షేక్ ఖాజావలి, ఆయన సోదరుడు చినఖాజా వలిలు స్వంత నిధులనుండి 5వేలరూపాయల ఆర్థికసాయమందించారు. పెంచలయ్య మృతిచెందగా ఆయన అంత్యక్రియలకు కూడా ఆర్థికపరిస్థితి లేనందున స్పందించిన ఖాజావలి 5వేల రూపాయలు అందజేసి తన వితరణ చాటుకున్నారు. ఆకుటుంబానికి అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు రూరల్ తెలుగుదేశం యూనిట్ ఇన్‌చార్జ్ కొండ్రెడ్డి రమణారెడ్డి, బూత్‌కమిటీ కన్వీనర్ రియాజ్, కవలకుంట సుబ్బారెడ్డి, చెంచుమణి, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## పంజాబీడాబాను ప్రారంభించిన టీడీపీ నేతలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు-ముంబాయి జాతీయరహదారిపై ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని బైపాస్‌రోడ్డు సమీపంలో ఏర్పాటుచేసిన పంజాబీడాబా హోటల్‌ను బుధవారం స్థానిక తెలుగుదేశం నాయకులు ప్రారంభించారు. పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మకూరు వ్యవసాయమార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, నియోజకవర్గ సీనియర్ తెలుగుదేశం నాయకులు కేతా విజయభాస్కర్‌రెడ్డిలు ఈ హోటల్‌ను ప్రారంభించారు. హోటల్ నిర్వహకులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బొగ్గవరపు శ్రీకాంత్, మనోజ్, సునీల్, కృష్ణ, పవన్,మహేంద్ర, హరికృష్ణలు అతిథులకు స్వాగతం పలికారు. ఈసందర్భంగా టిడిపి నేతలు తుమ్మల చంద్రారెడ్డి, కేతా విజయభాస్కర్‌రెడ్డిలు మాట్లాడుతూ నెల్లూరు-ముంబాయి రహదారిపై ఆహ్లాదకరమైన ప్రదేశంలో ఈ డాబాహోటల్ ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు. ఇక్కడ ఆంధ్ర రుచులతోపాటు తమిళనాడు, కర్ణాటక రుచులు కూడా అందిస్తున్నారని, నాణ్యంగా రుచికరుంగా ప్రజలకు అందించి వారి మన్ననలు పొందాలని వారు ఆకాంక్షించారు. అతిథులకు హోటల్ నిర్వాహకులు శ్రీకాంత్ తదితరులు ధన్యవాదాలు తెలిపారు.

# పెంచలయ్య కుటుంబానికి రూరల్ ఎమ్మెల్యే భరోసా

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** జోహార్ కామ్రేడ్ పెంచలయ్య.. సాధిద్దాం సాధిద్దాం పెంచలయ్య ఆశయాలను సాధిద్దాం.. అసాంఘిక కార్యక్రమాలపై పోరాటం చేసి అమరులైన పెంచలయ్య గారి విగ్రహావిష్కరణ చేస్తాం. అంటూ బేషజాలు మరిచి ముక్తఖంఠంతో ఎలుగెత్తి చాటి ప్రజల మనిషి అని మరో చాటిన హ్యాట్రిక్ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో ఘన నివాళులు అర్పించిన జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, గంజాయి మహమ్మారి, రౌడీయిజం, అసాంఘీక కార్యక్రమాలపై అలు పెరుగని పోరాటం చేసి అసువులు బాసిన అమరవీరుడు పెంచలయ్య గారి పెద్దకర్మ సందర్భంగా ఆర్డిటి కాలనీ నందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతాప సభ జరిగింది. గంజాయి ఇతర అసాంఘిక శక్తులపై పోరాటం చేస్తున్న పెంచలయ్య గారి మరణాన్ని తీవ్ర పరిమాణంగా భావించి గంజాయిపై ఉక్కు పాదం మోపింది కూటమీ ప్రభుత్వం. ఘాతుకం జరిగిన 24 గంటల లోపల నిందితుల్ని అరెస్టు చేయడమే కాకుండా వారి కుటుంబానికి కొండంత భరోసాగా నిలిచారు ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి కుటుంబానికి ప్రత్యక్షంగా 10లక్షలు డబ్బులు ఇవ్వడమే కాకుండా వారి కుమార్తెలు బిడ్డలు చదువుని బాధ్యతలు తీసుకునే విధంగా సంచలన నిర్ణయం తీసుకొని ప్రజల గుండెల్లో నిలిచారు. పెంచలయ్య గారి విగ్రహం



ఏర్పాటు చేయడమో కాకుండా 50లక్షలు రూపాయలతో ఆర్డిటి కాలనీ అభివృద్ధి పనులు చేపట్టారు. మాటలు కంటే చేతల మిన్న అంటూ వారి కుటుంబానికి అన్ని విధాలు ఆదుకున్న కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని ప్రజలందరూ ప్రశంసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితోపాటు జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, సీపీఎం నాయకులు మాజీ డిప్యూటీ మాదాల వెంకటేశ్వర్లు, బిజెపి నాయకులు ఎర్రబోలు రాజేష్ మరియు ఇతర కూటమినేతను పాల్గొన్నారు.

# నెల్లూరులో ఘనంగా ప్రారంభమైన మాస్టర్ అథ్లెటిక్స్



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని ఏసీ స్టేడియంలో కంది నారాయణమ్మ జ్ఞాపకార్థం వారి కుమార్తె పి.భాగ్యరెడ్డి ఆధ్వర్యంలో 44వ రాష్ట్ర మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నెల్లూరు జిల్లాతోపాటు వివిధ జిల్లాలకు సంబంధించిన క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. వాకింగ్, రన్నింగ్ రేసు, షాట్ పుట్, హై జంప్‌తోపాటు వివిధ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మేయర్ భానుశ్రీ

ముఖ్యఅతిథిగా మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలను భాగ్యరెడ్డి తన తల్లి పేరుమీద ఇంత పెద్ద ఎత్తున నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ పోటీల్లో మంచి ప్రతిభ చూపిన వారు కేరళలో జరిగే నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ కు ఎంపిక అవుతారన్నారు. అలాగే వరల్డ్ వైడ్ మాస్టర్ అథ్లెటిక్స్ కొరియాలో నిర్వహిస్తారన్నారు. గెలుపోటములు ముఖ్యం కాదని, ఈ పోటీల్లో పాల్గొనడం ముఖ్యమన్నారు. 80, 90 వయస్సు ఉన్నవారు కూడా ఎంతో ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొనడం యువతకు స్ఫూర్తి ఇస్తుందన్నారు. 10, 11వ తేదీలలో జరగనున్న ఈ పోటీలలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. పలు జిల్లాలకు చెందిన మాస్టర్ అథ్లెటిక్స్ ఈ పోటీల్లో పాల్గొని సత్తా చాటారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భానుమతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కావలి పోలీస్ కమాండ్ కంట్రోల్ ఆఫీసులో ఐజీ సర్వేష్ట త్రిపాటి

**కావలి, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలో జరుగుతున్న నేర నియంత్రణ, పలు కేసుల పై ఐజి సర్వేష్ట త్రిపాటి నెల్లూరులోని కొన్ని పోలీస్ స్టేషన్లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడే రికార్డును పరిశీలించడం సిబ్బందికి తగు సూచనలు, సలహాలు చేశారు. అలాగే బుధవారం సాయంకాలం కావలి పట్టణంలోని పోలీస్ కమాండ్ కంట్రోల్ ఆఫీస్ లో కావలి సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి నేరాలపై క్రైమ్ రేట్‌పై చర్చించారు. కావలి సబ్ డివిజన్లో ఆరు పోలీస్టేషన్లో పరిశీలించడం జరిగిందని, క్రైమ్ రేట్లు కూడా తక్కువగా ఉన్నాయని, అలాగే ప్రజలతో పోలీస్ ఈ విధంగా వ్యవహరించాలని అధికారులకు తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత్ వెజెండ్ల ఉన్నారు.




# శాంతి నగర్‌లో వైభవంగా అయ్యప్ప పడిపూజ





**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** నగరంలోని డైకాస్ రోడ్డు శాంతి నగర్ లో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం బుధవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. గురువు నరేష్ గురుస్వామి ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు. స్థానిక కంచర్ల ప్రసాద నాయుడు అయ్యప్ప స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మాల దారి స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని రాత్రి వరకు భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. స్థానికంగా నిర్వహించిన భజన కార్యక్రమాలు స్థానికులను ఆకట్టుకున్నాయి.



# మూలస్థానేశ్వరుని హుండీ లెక్కింపు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలో వెలసియున్న శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శ్రీ వార్ల హుండీలు లెక్కింపు బుధవారం ఉదయం10 గంటలకు దేవదాయ ధర్మదాయ శాఖా కార్యాలయపు పర్యవేక్షణాధికారి సి.హెచ్ శ్రీనివాసబాబు, రెవెన్యూశాఖ, పోలిస్ శాఖ, రిటైర్ స్టేట్ బ్యాంక్ ఎంప్లాయిస్, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఉద్యోగస్తుల ఆధ్వర్యంలో మరియు శ్రీ పుట్టా అజయ్ కుమార్ రెడ్డి ,రిటైర్ కార్యనిర్వహణాధికారి వేణుగోపాల్, భక్తుల సమక్షంలో దేవస్థాన సిబ్బందిచే హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ హుండీలు (2025వ సంవత్సరం ఏప్రిల్ 17వ తేదీ నుండి డిసెంబర్ 10వ తేదీ) వరకు 7నెలల 23 రోజులకు గాను హుండీల లెక్కింపు వలన వచ్చిన జమ మొత్తం రూ.20,27,968/–లు, బంగారం 45 గ్రాములు, వెండి 355 గ్రాములు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఆర్వభూమి వెంకట శ్రీవాసులరెడ్డి తెలిపారు. ఈ మొత్తం నగదును మూలాపేట ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ నందు జమ చేశారు.

# కోటి సంతకాల ప్రతులను కాకాణికి అందచేత




**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** మెడికల్ కళాశాలల ప్రైవేటికరణను నిరసిస్తూ ఆత్మకూరు నియోజకవర్గ వ్యాప్తంగా సేకరించిన కోటి సంతకాల ప్రతులను బుధవారం జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గ పరిశీలకులు పేర్నాటి కోటేశ్వరరెడ్డి, కూనం సుధాకర్ రెడ్డి, అంబటి కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

# అయ్యప్ప మండల పూజల మహాదీపారాధన



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వేదాయపాలెంలో అయ్యప్ప స్వామి దేవస్థానంలో కేరళ సాంప్రదాయ మండల పూజలు బుధవారం ఆలయ ప్రాంగణం నందు అంగరంగ వైభవంగా అలంకరించి కేరళ సాంప్రదాయంలో ఆర్చక తంత్రులు పూజలు నిర్వహించారు. తొలుత అయ్యప్ప స్వామికి నిర్మాల్య దర్శనం,పాలాభిషేకం, మహాగణపతి హోమం, దేవాలయ ప్రాంగణమంతా వివిధ సుగంధ పుష్పాలంకరణతో స్వామి వారికి ఉష పూజ, శ్రీ వేలి ఉత్సవం, కలశపూజ, నవకాభిషేకం, ఉచ్చ పూజ,మహా పుష్పభిషేకం, శ్రీ వేలి ఉత్సవం, సాయంత్రం పూలంగి సేవ దర్శనం, మహాదీపారాధన, భగవతి సేవ, శ్రీవేలి ఉత్సవం,పడి కర్పూర దీపం, హరిహరాసనం సేవ జరిగాయి. ఈ సందర్భంగా భగవతి సేవలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల పూజ, అన్నదానం, రాత్రి స్వాములకు బిక్ష కార్యక్రమంకు బట్టేపాటి శ్రీనివాసులు రెడ్డి, స్నేహలతమ్మ దంపతులు, బట్టేపాటి రంగారెడ్డి ఆషితమ్మ దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమాలు అధ్యక్షులు గూడల శేషగిరిరావు కార్యదర్శి కత్తులవెంకటరత్నం కోశాధికారి గడ్డం రత్నయ్య పర్యవేక్షణలో జరిగాయి. కమిటీ సభ్యులు కత్తి మోహన్ రావు కేజీ శంకరన్, బొగ్గుల మురళీమోహన్ రెడ్డి, పావలా ప్రసాద్, అశోక్ చంద్ర పలువురు అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.